ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

## తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌గా గణేష్



**ప్రజానావ, తూప్రాన్:**
తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌గా గణేష్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ బదిలీ కాగా, ఆయన స్థానంలో కరీం నగర్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న గణేష్ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై రానున్నారు.

## బాణాసంచా దుకాణాలకు 51 దరఖాస్తులు

**మెదక్ జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారి వెంకటేష్**



**ప్రజానావ, మెదక్:**
మెదక్ జిల్లాలో బాణాసంచా దుకాణాల ఏర్పాటు కోసం మెదక్, రామాయంపేటతో కలిపి మొత్తం 57 మంది దరఖాస్తులు వచ్చాయని మెదక్ జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారి వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబడిన టపాకాయలను అమ్మడానికి వీలు లేదన్నారు. పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**డాక్టర్ మోహన్‌నాయక్**

**ప్రజానావ, రామాయంపేట**
మెదక్ జిల్లారామయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో సావిత్రి రోడ్డు ప్రమాదంలో 20 రోజుల క్రితం మరణించారు. ఈ విషయాన్ని లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌కు వారి కుటుంబ పరిస్థితులు అన్నగారికి వివరించారు. వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ. 5వేలు, 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భిక్షపతి, రమేష్, రాజు, రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కోటి పార్థివ లింగాల వాహనానికి పూజలు

**ప్రజానావ, చేగుంట:**
కాశీలో కోటి పార్థివ లింగాల నిమజ్జన కార్యక్రమంలో మన చేగుంట గ్రామం భక్తులు స్వహస్తాలతో తయారుచేసిన లింగాల వాహనం కాశీ యాత్రకు ఆదివారనాడు బయలుదేరింది.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయము నుండి భక్తులందరూ వాహనానికి పూజ చేసి రథానికి హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదం స్వీకరించి శివ అనుగ్రహానికి పొంది. వైశ్య సంఘ సభ్యులు, వాసవి మహిళ సభ్యులు, శివ భక్తులు అందరు వాహనానికి మంగళ హారతులతో పూజలు చేసి కాశీకి పంపించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు తడుపులూరి నాగరాజు, అయిత పరం జ్యోతి, మంచి కట్ల శ్రీనివాస్, నాగభూషణం, చందు, శంకర్, నంగనూరి శీను, ఎర్రం శంకర్, టి హనుమయ్య, అయిత రామలింగం, గోలి మహేష్, శ్రీనివాస్, మహేష్, మాశెట్టి నాగభూషణం, వెంకటేశం, బాలేశం, అల్లంకి చంద్రమౌళి, ఎర్రము మహేష్, మెదక్ రాములు, వాసవి మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**ప్రజానావ, మెదక్:**
ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం మెదక్ మండలంలోని మగ్దంపూర్ గ్రామంలో ఎమ్మెల్యే రోహిత్ రావు ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలన్నారు.
ప్రభత్వం రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రతి చివరి గింజ వరకు కొంటుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులకు వరి ధాన్యం సెంటర్‌లో వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామంలో సభ్యుల సహాయంతో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు గురించి గ్రామస్తులందరిని అభినందించారు. అనంతరం గ్రామస్తులు మెదక్ పట్టణంలోనీ నవాబు నుండి మగ్దంపూర్ బీటీ రోడ్డును గత పది సంవత్సరాల కాలంలో గడుస్తున్న రోడ్డు వేయలేదని ఆయనను అడిగారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు మాటిస్తూ అతి త్వరలోనే బీటీ రోడ్డు పూర్తి చేస్తానని, రోడ్డు పనులు పూర్తయ్యాకే మళ్లీ మీ ఊర్లోకి అడుగు పెడతానని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో మెదక్



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్, శ్రీనివాస్ చౌదరి, మెట్టు సిద్ది రాములు, నాగరాజు ఎల్లోల మురళీ రజనీకాంత్, కుమార్‌గౌడ్, గిరిగౌడ్, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అభినందనీయం

**కళాశాల ప్రధాన ఉపాధ్యాయులు మధు శ్రీవత్సవ**



**ప్రజానావ, దౌల్తాబాద్:**
దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల ఒకేషనల్ కోర్స్ కంప్యూటర్ సైన్స్ కనీసం వసతులను దృష్టిలో ఉంచుకొని, పూర్తిగా శిథిలావస్థకు చేరిన కంప్యూటర్ ఫర్నిచర్‌ను అందించడానికి సీయోరా డెవలపర్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ హబ్సిగూడ సహృదయంతో ముందుకురావడం అభినందనీయమని కళాశాల ప్రధానోపాధ్యాయులు మధు శ్రీవాత్సవ అన్నారు. ఆదివారం కళాశాలకు కంప్యూటర్ ఫర్నిచర్ కోసం రూ.15 వేల నగదును సియోర బ్రాంచ ్మేనేజింగ్ డైరెక్టర్ ఆల శివారెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీణారెడ్డి కళాశాలకు అందించారు. ఈ దాతృత్వ హృదయానికి కళాశాల ప్రిన్సిపాల ్మధు శ్రీవాత్సవ మరియు అధ్యాపక సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థిని విద్యార్థులకు ఈ సామాజిక వితరణ మరికొన్ని సంస్థలకి సియోరా గ్రూప్ హబ్సిగూడ ఆదర్శమని అధ్యాపక సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## అందెభాస్కర్ కుటుంబాన్ని పరామర్శించిన సుల్తాన

**ప్రజానావ, దౌల్తాబాద్:**
మిరుదొడ్డి మండలం అందె గ్రామానికి చెందిన ప్రజా ఉద్యమకారుడు కళాకారుడు అందె భాస్కర్ తండ్రి కామ్రేడ్ అందె బాలయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ వారి స్వగ్రామం అందెలో కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కామ్రేడ్ బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుల్తాన మాట్లాడుతూ కామ్రేడ్ బాలయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. బాలయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో రాయపోలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రాజు, జర్నలిస్ట్ గణేష్ పాల్గొన్నారు.



# నిర్వాసితులు కన్నుమూస్తే.. ఆరడుగుల జాగ కరువు

## డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

**ప్రజానావ, గజ్వేల్:**
మల్లన్నసాగర్ నిర్వాసితులకు భూసేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మల్లన్నసాగర్ ఆర్అండ్ కాలనీ వేములఘాట్ కాలనీలో నిర్వాసితులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నేటికి 1636 కుటుంబాలకుపైగా ప్లాట్‌లను రిజిస్ట్రేషన్ చెసినప్పటికీ ప్లాట్‌లు చూపలేదన్నారు. ఒక్క వేములఘాట్‌లోనే 600ల కుటుంబాలకు ప్లాట్‌లు చూపలేదన్నారు. అన్ని కుటుంబాలకు ఆర్అండ్ ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బలవంతంగా ఇండ్లు ఖాళీ చేయించిన సమయంలో నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ.50వేల రవాణా ఖర్చులను దళారులు కొట్టేసిన వ్యవహారంపై విచారణ జరపాలని



డిమాండ్ చేశారు. వాటిని తిరిగి నిర్వాసితులకు అందించాలన్నారు. మల్లన్నసాగర్ గ్రామాలైన అప్పుడు వేములఘాట్, పల్లెపహాడ్, ఏట్టిగడ్డ కిష్టాపూర్, ఎర్రవళ్ళిలో నాలుగు హై స్కూల్‌లు ఉంటే.. ఇప్పుడు కేవలం ఏటిగడ్డ కిష్టాపూర్‌లో మాత్రమే హై స్కూల్ ఉండటం చూస్తూంటే నిర్వాసితులను ఆర్థికంగా దెబ్బతోపాటు వారి పిల్లలను చదువు కుడా దూరం చేసే కుట్ర జరుగుతుందన్నారు. యువతకు కంపెనీల్లో జాబ్ ఇస్తామనే హామీ ఊసేలేదన్నారు. గ్రామ పంచాయతీలకు పక్క భవనాలు కుడా లేవన్నారు. పూర్వం గ్రామాల్లో బడి, గుడి, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు ఏ విధంగా ఉండేనో ఇప్పుడు అదేవిధంగా నిర్మించాలన్నారు. నిర్వాసితులకు గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. నిర్వాసితులు మరణిస్తే కాలేయడానికి కనీసం స్మశాన స్థలం లేక అవస్థలు పడుతున్న పరిస్థితి నిర్వాసితుల కుటుంబాల్లో ఉండటం దారుణమన్నారు. మల్లన్న సాగర్ పోరాటంలో భాగమైన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున నిర్వాసితులకు ఆర్అండ్ ప్యాకేజీ అందించడంపై చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు శ్రీనువాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఉపేందర్, శీను, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**డీసీసీబీ చైర్మన్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**



**ప్రజానావ, తూప్రాన్:**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతులంతా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట డీసీసీబీ చైర్మన్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మెదక్ జిల్లా తూప్రాన్ పీఏసీఎస్ కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం 500 బోనస్‌ను క్యాబినెట్‌లో ప్రకటించడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలన్నారు. ప్రభుత్వం రైతులకు మంచి మద్దతు ధర అందజేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్‌లు, మున్సిపల్ కౌన్సిలర్ రవీందర్‌రెడ్డి, నాయకులు మామిండ్ల కృష్ణ, రవిగుప్తా, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజానావ, గజ్వేల్:**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ పాఠశాల 1983 84 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గౌరారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. చదువుకున్న మధుర స్మృతులను నెమరవేసుకుంటూ ఆత్మీయంగా ఆనందంగా గత నాలుగు దశాబ్దాల క్రితం ఒకచోట చదువుకున్న అందరం ఒకచోట కలవడం సంతోషంగా ఉందని భావోద్వేగానికి గురై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సత్యనారాయణ, నాగేశ్వరరావు, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, అంబదాస్, భిక్షపతి, రమేష్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రఘునందన్‌రావు



**ప్రజానావ, దౌల్తాబాద్:**
బీజేపీ రాయపోల్ మండల అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్ మేనకోడలు వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు హాజరై నూతన వధూవరులు హిందూ నవీన్‌గౌడ్‌లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్, రాయపోల్ మాజీ అధ్యక్షులు మాదాసు వెంకట్ గౌడ్, మంకిడి స్వామి, గజ్వేల్ రామచంద్రం, నాయకులు నీల స్వామి, రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేష్‌గౌడ్, నమసాని స్వామి, ఉదయపూర్ నర్సింహులు, రామ్‌సాగర్ వెంకట్‌గౌడ్, మల్లేశం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజానావ, దౌల్తాబాద్:**
బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం ఎల్కల్ మాజీ ఉప సర్పంచ్ పిట్ల స్వామి తండ్రి నర్సింహులు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్కల్ మాజీ ఉప సర్పంచ్ పిట్ల స్వామి తండ్రి నర్సింహులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రైల్వే బోర్డ్ మాజీ సభ్యులు లక్ష్మారెడ్డి, నాయకులు కుమార్, మల్లేశం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**తహశీల్దార్ రజనీకుమారి**

**ప్రజానావ, రామాయంపేట:**
మెదక్ జిల్లా రామాయంపేట ఎమ్మార్వో కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో రజినికుమారి ఆదివారం సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల ఎమ్మార్వో కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ప్రజావాణి




కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

